





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
డిసెంబరు 17, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## హైదరాబాద్‌కు
# ఐఐఎం మంజూరు చేయండి

**హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయాలన్న సీఎం.. కేంద్రమంత్రితో రేవంత్ భేటీ**

**కేంద్రీయ, 16 నవోదయ .. విద్యాలయాల డిమాండ్**

**విద్యా విస్తరణకు తెలంగాణ ప్రతిపాదనలు**



హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి

(మిగతా 2వ పేజీలో)



# మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే

**కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండేళ్లే గడువు**

**సర్పంచ్ ఎన్నికల్లో సీఎం ప్రచారం అపూర్వం**

**విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం**

**ఎంపీటీసీ-జెడ్పీటీసీల్లో ఐక్యతతో ముందుకు**

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండేళ్లకే పరిమితమవుతుందని, తిరిగి అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మీరు ఐదేళ్ల కాలానికి గెలిచినా మిగిలిన సగం కాలం బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు కొనసాగిస్తారని వ్యాఖ్యానించారు. ఖానాపూర్, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో గులాబీ జెండా మళ్లీ ఎగరవేయడం ఖాయమని తెలిపారు. మంగళవారం తెలంగాణభవన్‌లో ఖానాపూర్, షాద్‌నగర్ ప్రాంతాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఐకమత్యంతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల కోసం సీఎం స్వయంగా జిల్లాలు తిరుగుతూ ప్రచారం చేయడం చరిత్రలో

(మిగతా 2వ పేజీలో)

# లీకులు ఇచ్చినోళ్లు మెంటల్‌గాళ్లు

**సమావేశ వివరాలను బయటపెట్టొద్దని**

**ప్రధాని మోదీ చెప్పినా పట్టించుకోలేదు**

**ఆ ఎంపీలెవరో చెప్తే చర్యలు తీసుకుంటాం**

**మీడియాతో ఇష్టాగోష్టిలో కిషన్‌రెడ్డి**

**2036 ఒలింపిక్స్ అవకాశం భారత్‌కు దక్కేలా ప్రయత్నిస్తున్నామన్న కేంద్రమంత్రి**






# రోజ్‌గార్' బిల్లుపై గరం గరం

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టం**

**లోక్‌సభలో 'వీబీం-జీ రామ్ జీ' బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం**

**తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్ష సభ్యులు**

**లోక్‌సభ లోపల, బయట ఆందోళనలు**

# ఐదేళ్లలో 5 బిలియన్ డాలరు



**భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్యం రెండు రెట్లు పెరగాలి**

**భారత్‌లో ఆర్థిక వృద్ధికి అద్భుతమైన అవకాశాలున్నాయి**

**పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకురావాలి**

**బిజినెస్ ఫోరమ్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు**

# ప్రాణాలు తీసిన పొగమంచు

**యమునా ఎక్స్‌ప్రెస్‌వేలో బహుళ వాహనాల ఢీకొట్టు**

**13 మంది మృతి, 43 మందికి గాయాలు**

**పొగమంచుతో మీటరు దూరం కూడా కనిపించని పరిస్థితి**

**మంటల్లో కాలిపోయిన బస్సులు, కార్లు**



మథుర: ఉత్తరప్రదేశ్‌లోని యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై శీతాకాలపు దట్టమైన పొగమంచు ఘోర విషాదాన్ని మిగిల్చింది. ముందేముందో కనిపించని పరిస్థితుల్లో ఒకదాని వెంట ఒకటి ఢీకొన్న పలు వాహనాల ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 43 మంది తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం తెల్లవారుజామున ఆగ్రా-నోయిడా మార్గంలో మథుర జిల్లా బల్‌దేవ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఉదయం సుమారు 4.30 గంటల సమయంలో ఎక్స్‌ప్రెస్‌వేపై దృగ్గోచరత కేవలం ఒక మీటరు వరకే పరిమితమైంది. ఈ క్రమంలో ముందుగా ఒక బస్సు ప్రమాదానికి గురవగా, దానివెనుక వేగంగా వచ్చిన

(మిగతా 2వ పేజీలో)

# నగరంలో నివసిస్తున్న సంస్థాన్ ఓటర్ల చూపు ఉంగరం వైపే!

**మా కుటుంబాలను వదిలి నగరంలో జీవిస్తున్నాము, మన కుటుంబాలకు ఆపద వస్తే ఉచిత అంబులెన్స్ ఉంది అనే ధైర్యం మాకు ఉంది.!**

**నిరుపేద కుటుంబాల్లో చనిపోతే అత్యవసర ఖర్చులకు ఆసరాగా నిలిచింది లింగస్వామి కదా.! సేవలు మరిచిపోతామా.!**

**గ్రామానికి 7 సంవత్సరాలుగా ఒకవైపు అభివృద్ధి కి మరొకవైపు సామాజిక సేవ నిలిచేవాడికే మద్దతు ఇద్దాం.! గ్రామ సర్పంచిగా అవకాశం కల్పిద్దాం.!**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో బతుకుదెరువు కోసం వెళ్లిన నారాయణపురం ఓటర్లు ఉంగరం గుర్తుకు మద్దతిస్తున్నారు, వృద్ధ తల్లిదండ్రులను గ్రామంలో వదిలి బతుకుదెరువు కోసం భాగ్యనగరం, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి ఓటర్ నూట ఇదే మాట.! మన గ్రామానికి సేవ చేస్తున్న వాడికి ఓటు వేద్దాం అని అంటున్నారు నిరుపేదల కుటుంబంలో వృద్ధులు ఇతర కారణాల చేత ఎవరైనా మరణిస్తే అత్యవసర ఖర్చుల నిమిత్తం 5000/ వేలు ఆర్థిక సహాయం అందించే వారికి, అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారికి ఆర్థిక సహాయం అందిస్తున్న మన లింగసానికి ఓటు వేస్తామని అంటున్నారు నిరుపేదల ఇంట్లో పెళ్లి జరిగితే బియ్యాన్ని, నిత్యవసర వస్తువులను అందిస్తూ గతంలో కరోనా మహమ్మారి విపత్కర పరిస్థితుల్లో గ్రామంలోని ప్రతి ఒక్కరికి కుల మతాలకతీతంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను ప్రతి ఇంటికి అందించిన ఘనత ఆ నాయకుడిదే అని అన్నారు, వారికే ఓటు వేద్దామని ప్రతి ఒక్కరి నూట ఇదే మాట..! తల్లితండ్రులకు దూరంగా బతుకుతున్న వేలాది మందికి కుటుంబాల్లో ఒక ధైర్యం గ్రామంలో ఏర్పాటు చేసిన "అంబులెన్స్" మా అందరికీ ఒక భరోసా.! మన సొంత గ్రామాని వదిలి బతుకుదెరువుకు వెళ్లిన మేమందరం మా కృతజ్ఞతతో వంగరానికి ఓటు వేస్తాం అంటున్న సంస్థాన్ జనం.! గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే గ్రామ మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలంటే కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు, ఎమ్మెల్యే నిధులు, ఎమ్మెల్సీ నిధులు, ఎంపీ నిధులు, రాజ్యసభ, నిధులు వాడితేనే గ్రామం ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చెందుతుంది ఈ నిధులు వాడి అభివృద్ధి చేయగల ఏకైక నాయకుడు మన ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి వారిని గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామం మోడల్ గ్రామంగా అభివృద్ధి చెందుతుందని అంటున్నారు రాజకీయ విశ్లేషణకులు గత ఎన్నికల్లో ఒక్క ఓటుతో ఓడినా కూడా "అదరక "బెదరక" గ్రామ సేవకి కంకణ బద్ధుడై ప్రతినిత్యం గ్రామ సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తూ.! ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తూ.! ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇప్పిస్తూ.! సామాజిక సేవలు గ్రామంలో నిర్వహిస్తూ 7 సంవత్సరాలుగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవ చేస్తున్న ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి కి ఓటు వేస్తామంటున్నారు గ్రామ ప్రజలు

## లీకులు ఇచ్చినోళ్లు మెంటల్‌గాళ్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీతో తెలంగాణ ఎంపీల భేటీకి సంబంధించిన వివరాలు బయటకు పొక్కడంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. భేటీ వివరాలను లీకు చేసినోళ్లు మెంటల్ గాళ్లు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశ వివరాలను బయటకు చెప్పొద్దని స్వయంగా ప్రధాని మోదీ ఆదేశించినప్పటికీ.. పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఢిల్లీలోని అధికారిక నివాసంలో మంగళవారం కిషన్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. లీకులు ఇచ్చిన ఎంపీలెవరో మీడియా ప్రతినిధులు చెప్తే.. వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మోదీతో భేటీ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతం గురించి చర్చించామని తెలిపారు. సాధారణంగా ఏ యాజమాన్యమైనా.. సంస్థ ప్రతినిధులతో సమావేశమైనప్పుడు అభివృద్ధి గురించి ఎంత సీరియ్‌సగా చర్చిస్తుందో.. తమ భేటీ సైతం అలాగే జరిగిందని ఒక మీడియా సంస్థ పని తీరును ఉదహరిస్తూ చెప్పారు. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మోదీ సూచించినట్లు తెలిపారు. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితీన్ నబీన్ నియామకంపై స్పందిస్తూ.. సాధారణ కార్యకర్త నుంచి అధ్యక్షుడి స్థాయి వరకు వెళ్లే అవకాశం ఒక్క బీజేపీలోనే ఉంటుందన్నారు. కాగా, 2036 ఒలింపిక్స్‌ను భారత్‌లో నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలో సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించేందుకు 792 జిల్లాల్లో ఖేలో ఇండియా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అథ్లెట్ డెవల్‌పమెంట్ ప్రోగ్రామ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను గుర్తించి, ఎనిమిదేళ్ల పాటు శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకోసం ఒక్కో క్రీడాకారుడిపై ఏటా రూ.6.28 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మేకిన్ ఇండియాలో భాగంగా స్పోర్ట్స్ పరికరాలను తయారు చేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు, వారికి ఆర్థిక సాయం అందించేందుకు ఫిట్ ఇండియా మూమెంట్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. 2014 నుంచి ఇప్పటిదాకా దాదాపు 3,181 కోట్లతో 350 క్రీడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపట్టామన్నారు.

## రోజ్‌గార్' బిల్లుపై గరం గరం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 20 ఏళ్లుగా అమలవుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో.. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ప్రతిఏటా 125 పనిదినాలకు హామీ ఇస్తూ మరో చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, అజీవికా మిషన్%-%గ్రామీణ(వీబీ-జీ రామ్ జీ) బిల్లు%-%2025ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశాయి. చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం పట్ల మండిపడ్డాయి. బిల్లును క్షుణ్నంగా పరిశీలించాలని, అందుకోసం పార్లమెంటరీ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశాయి. చరిత్రాత్మకమైన ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడానికి మోదీ సర్కార్ కుట్రలు చేస్తోందని ఆరోపించాయి. విపక్షాల అభ్యంతరాలను శివరాజ్‌సింగ్ చౌహాన్ కొట్టిపారేశారు. తమ ప్రభుత్వం గాంధీజీ ఆశయాలు, ఆదర్శాలను విశ్వసించడమే కాకుండా త్రికరణ శుద్ధిగా అమలు చేస్తోందని వివరించారు. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ముసాయిదా బిల్లు రాజ్యాంగ విరుద్ధమని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా విమర్శించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిరుపేదలకు ఏడాదికి 100 రోజులపాటు పని దొరుకుతోందని అన్నారు. మోదీ ప్రభుత్వం పేదల ఉపాధి హక్కును దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు.

## రాజకీయ రౌడీలు తయారయ్యారు... జాగ్రత్త!:

(మొదటి పేజీ తరువాయి)

కొత్తగా ఎంపికైన 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామకపత్రాలు అందజేత గట్టిగా సూచించారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ పరేడ్ మైదానంలో కొత్తగా ఎంపికైన 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. నాలుగేళ్లుగా కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న యువతకు న్యాయం చేశామన్నారు. "సంబంధిత నోటిఫికేషన్‌పై వేసిన కేసులను పరిష్కరించి, పారదర్శకంగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిది. నా హయాంలో ఇప్పటివరకు 23 వేలకు పైగా పోలీసు ఉద్యోగాలు, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం" అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఉదంతాన్ని గుర్తుచేసుకుంటూ చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. "రాజకీయ ముసుగులో నేరాలు చేసే రాజకీయ రౌడీలు తయారయ్యారు. వివేకా హత్య జరిగిన రోజు, ఆయన గుండెపోటుతో చనిపోయారని మొదట నేను కూడా నమ్మాను. కానీ మధ్యాహ్నానికి అది హత్య అని తెలిసింది. ఘటనా స్థలంలో రక్తపు మరకలు కడిగేశారు. ఈ విషయం స్థానిక సీఐకి తెలిసినా ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వలేదు. ఆ తర్వాత 'నారాసుర రక్తచరిత్ర' అంటూ నా చేతికి కత్తిపెట్టి దుష్ప్రచారం చేశారు. ఆ కుట్రను ప్రజలు నమ్మడం వల్లే 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యాను. ఆ రోజు నేను మరింత అప్రమత్తంగా ఉండి ఉంటే ఓడిపోయేవాడిని కాదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు విధి నిర్వహణలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని చంద్రబాబు హితవు పలికారు. గతంలో ఒక పాస్టర్ ప్రమాదంలో మరణిస్తే, దాన్ని ప్రభుత్వ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందని, కానీ సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిజం బయటపడిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో రౌడీయిజం, ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఎంపికైన కానిస్టేబుళ్లకు ఈ నెల 22 నుంచి తొమ్మిది నెలల పాటు శిక్షణ ప్రారంభం కానుంది.



## ఆ కానిస్టేబుల్ ఉద్యోగంతోనే మా నాన్న మాకు జీవితాన్నిచ్చారు: పవన్ కల్యాణ్

కూటమి ప్రభుత్వం ప్రజల మానప్రాణాల సంరక్షణకు, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కొత్తగా ఎంపికైన 6,100 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు పవన్ కూడా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి తరతమ భేదాలకు తావుండదని, కొత్త కానిస్టేబుళ్లు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పవన్ తన తండ్రిని గుర్తుచేసుకుంటూ భావోద్వేగపూరిత ప్రసంగం చేశారు. "నా తండ్రి కూడా కానిస్టేబుల్‌గానే ఉద్యోగ జీవితం ప్రారంభించారు. పనిలో నిబద్ధత, ఎదగాలన్న బలమైన కాంక్షతో ప్రమోషన్లు పొంది ఏఎస్ఐ స్థాయికి చేరుకున్నారు. ఆ కానిస్టేబుల్ ఉద్యోగంతోనే మాకు జీవితాన్నిచ్చారు, చదివించారు. ఆయన విలువలతో కూడిన ప్రస్థానమే మాకు స్ఫూర్తి. మీలా ఒక కానిస్టేబుల్‌గా ప్రారంభమైన మా నాన్నగారు ఇచ్చిన స్ఫూర్తే నన్ను ఈరోజు మీ ముందు నిలబెట్టింది" అని తెలిపారు. కానిస్టేబుళ్లే పోలీస్ శాఖకు మూల స్తంభాలని, వారి ధైర్యమే శాఖకు జీవమని కొనియాడారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి శాంతిభద్రతలతోనే ముడిపడి ఉందని పవన్ కల్యాణ్ అన్నారు. "ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తమ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు రావడానికి పటిష్ఠమైన శాంతిభద్రతలే కారణమని చెప్పారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చెప్పేది కూడా ఇదే. శాంతిభద్రతలు కల్పించడంలో మీరే కీలక పాత్ర పోషించాలి" అని సూచించారు. పోలీసులు ధరించే ఖాకీ చొక్కా సమాజానికి రక్షణ కవచం లాంటిదని, దాని గౌరవాన్ని కాపాడాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయని పవన్ విమర్శించారు. క్రికెట్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ వంటివి గ్రామ స్థాయికి చేరాయని, సైబర్ మోసాలు పెరిగిపోయి అమాయకులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటిత నేరాల నియంత్రణపై కొత్త కానిస్టేబుళ్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇటీవల కొన్ని తీవ్రవాద జాడలు కూడా బయటపడుతున్నాయని, వాటిపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. 2022లో నోటిఫికేషన్ ఇచ్చి, న్యాయపరమైన చిక్కులు వస్తే గత ప్రభుత్వం పట్టించుకోలేదని, దీనివల్ల అర్హత సాధించిన అభ్యర్థులు మూడేళ్ల విలువైన సమయాన్ని కోల్పోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, హోంమంత్రి వంగలపూడి అనిత పట్టుదలతో న్యాయపరమైన అడ్డంకులను తొలగించి, నియామక ప్రక్రియను వేగంగా పూర్తి చేశామని తెలిపారు. "మీరు ప్రజలకు అండగా ఉండండి, మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు. ఈసారి ఎంపికైన వారిలో 4051 మంది ఉన్నత విద్యావంతులు, 810 మంది సాంకేతిక కోర్సులు పూర్తి చేసిన వారు ఉన్నారని, వారి నైపుణ్యాన్ని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించాలని సూచించారు. ఎంపికైన 5,757 మందిలో 1,062 మంది మహిళలు ఉండటం సంతోషకరమని అన్నారు. ఈ నెల 22 నుంచి వీరికి 9 నెలల పాటు కఠిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఇళ్ల కూల్చివేతలపై సీబీఐ విచారణ జరిపించాలి..!

విజయవాడ భవానీపురంలో వైఎస్ జగన్ పర్యటించారు. భవానీపురంలోని జోజీనగర్ లో 42 ప్లాట్ల బాధితులను ఆయన పరామర్శించారు. భవానీపురంలో ఇటీవల ఇళ్లను కోల్పోయిన 42 కుటుంబాల తరుపున ఆయన అనేక విషయాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ పెండింగ్ లో ఉందని.. ఈనెల 31వ తేదీ వరకు 42 కుటుంబాలకు సుప్రీం కోర్టు ఊరట ఇచ్చిందన్నారు. అయితే పోలీసులు ప్రైవేట్ పార్టీకి మద్దతు తెలుపుతూ ఇళ్లను కూల్చేశారని.. 31వ తేదీ వరకు గడువు ఉన్నా అధికార దుర్వినియోగం చేసారని మండిపడ్డారు. ఇళ్లు కూల్చేసి 42 కుటుంబాలను రోడ్డుపాలు చేశారన్నారు. 2.17 ఎకరాల విలువ రూ.150కోట్లు పైగా ఉంటుందని.. 42 కుటుంబాలు 25ఏళ్లుగా ఇక్కడే ఇళ్లు కట్టుకుని ఉంటున్నాయని, వాళ్ల ఇళ్లను ధ్వంసం చేసారని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. 2016లో 1981 డేట్ తో తప్పుడు డాక్యుమెంట్లతో తప్పుడు సొసైటీ క్రియేట్ చేసారని.. 2.17 ఎకరాలు కాజేసేందుకు కుట్ర చేశారన్నారు. ఇందులో లోకేష్, కేశినేని చిన్ని, జనసేన కార్పొరేటర్ సోదరుడు ఇన్వాల్వ్ అయ్యారంటూ.. ఈ ఇళ్లకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి ఉందని తెలిపారు. బ్యాంకులు ఇళ్లు కట్టుకునేందుకు వీళ్లకు లోన్లు కూడా ఇచ్చాయని, స్థలం ఇంకొకరిదే అయితే రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని, అలాగే స్థలం ఇంకొకరిదే అయితే కరెంట్, డ్రైనేజ్ పర్మిషన్లు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. బాధితులకు న్యాయం చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదని.. ప్రైవేట్ వ్యక్తులకు మద్దతు ఇచ్చి జేసీబీలతో ఇళ్లు కూల్చేస్తారా..? స్థలం క్రమవిక్రయాలు జరిగే సమయంలో అభ్యంతరాలు ఉంటే చెప్పమని పేపర్ ప్రకటనలు కూడా ఇచ్చారన్నారు. అయితే అప్పుడు ఎవరూ అభ్యంతరాలు చెప్పలేదు. చంద్రబాబు, లోకేష్, కేశినేని చిన్ని, జనసేన కార్పొరేటర్ అంతా ఒక్కటై కుట్ర చేసారని జగన్ అన్నారు. అన్యాయంగా పేదల ఇళ్లను కూల్చేశారని.. భవానీపురంలోనే కాదు ఇలాంటి అన్యాయాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని జగన్ తెలిపారు. లిటికేషన్ ఉన్న భూములను అధికార పార్టీ నేతలే కబ్జా చేయిస్తున్నారని.. కొన్ని చోట్ల అధికార పార్టీ వాళ్లే లిటికేషన్ క్రియేట్ చేస్తున్నారని జగన్ మాట్లాడారు. భవానీపురం ఇళ్ల కూల్చివేతలపై సీబీఐ విచారణ జరిపించాలని.. ఫేక్ సొసైటీ క్రియేట్ చేసి పేద ప్రజల ఆస్తులపై ఎలా కన్నేశారో తేలాలని వైఎస్ జగన్ కోరారు.

## ఐదేళ్లలో 5 బిలియన్ డాలర్లు

అమ్మాన్: భారత్-జోర్డాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రెండు రెట్లు వృద్ధి చెందాలని, రాబోయే ఐదేళ్లలో 5 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. భారత్‌లో ఆర్థిక అభివృద్ధికి అత్యధిక అవకాశాలు ఉన్నాయని, భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని జోర్డాన్ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోదీ మంగళవారం రాజధాని అమ్మాన్‌లో జోర్డాన్ రాజు అబ్దుల్లా%-%2, యువరాజు అల్ హుస్సేన్‌తో కలిసి బిజినెస్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా పరుగులు తీస్తోందని చెప్పారు. త్వరలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. దేశంలో వ్యాపార అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. 140 కోట్ల మందితో కూడిన వినియోగ మార్కెట్, బలమైన తయారీ కేంద్రాలు, స్థిరమైన, పారదర్శక ప్రభుత్వ విధానాలు భారత్ సొంతమని వెల్లడించారు. ఈ అవకాశాలు అందిపుచ్చుకోవాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.



## ఆయిల్ పామ్ తోటలను పరిశీలించిన ఉద్యాన వన అధికారులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 16జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని బోర్నపల్లి, గ్రామంలో ఆయిల్ పామ్ తోటలను మండల ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, లోహియా మేనేజర్ విజయ్ భరత్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా లోహియ మేనేజర్ మాట్లాడుతూ ప్రస్తుతం 30-36 నెలల వయసున్న ఆయిల్ పామ్ తోటల్లో ప్రతి 3 నెలకు ఒకసారి సిపారసు చేసిన ఎరవులు యూరియా: 650 గ్రామ్, %బ్రూ%: 937 గ్రామ్, ఎం ఓ పి:500గ్రామ్, మాకునో 4 :250 గ్రామ్, బోరాన్ 100గ గ్రామ్ ప్రతి 6 నెలలకు మొక్క మొదలు నుండి 3 ఫీట్ దూరం లో వేసుకోవాలి. ఆసక్తి గల రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, ఒక పాసుపోర్టు సైజు ఫోటో సంబంధిత హెచ్ఈఓ కు లేదా లోహియ ఫీల్డ్ స్టాఫ్, ఏఈవో కి దరఖాస్తు చేసుకోగలరు అని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన విస్తరణ అధికారి బి. రాజేష్, లోహియ మేనేజర్ విజయ్ భారత్, ఫీల్డ్ ఆఫీసర్ ఎల్. రాజేష్, రైతులు తీగల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించిన మంత్రి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 16

జగిత్యాల పట్టణం పొన్నాల గార్డెన్ లో రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించిన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి, గాంజగి నందయ్య. గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి 8వ వార్డులో అనుమల్ల రాజ్ కుమార్ ఘనవిజయం సాధించిన సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ గురులింగం వినయ్ కుమార్, వార్డ్ మెంబర్లు అనుమల్ల రాజ్ కుమార్, అత్తినేని వనిత, ఎండి ముజాజ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాస భారత రత్నమాల పద్యపారాయణం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 16

శ్రీ కంచి కామకోటి శంకరమఠం శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర సరస్వతి మహాస్వామి వారి 32వ ఆరాధనోత్సవాల సందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో విద్యార్థులు మహాకవి బమ్మెర పోతన రచించిన మహాభాగవతం, కవిత్రయం నన్నయ్య తిక్కన ఎర్రనలు రచించిన వ్యాసభారతం లోని ఎంపిక చేసిన తెలుగు పద్యాలు పఠనం చేశారు. కంచి పీఠాధిపతి ఆశీస్సులతో కూడిన సర్టిఫికెట్ లు అమ్మవారి ఫోటో, కంకణం, ప్రసాదం పాఠశాలకు పంపించగా, వాటిని పద్యపఠనం చేసిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ, ఉపాధ్యాయులు జి.తరంగిణి, ఎ.రజిత, పి.రమేష్ ,పి.సృజన తదితరులు పాల్గొన్నారు.

# 21 న టాప్రా జిల్లా మహాసభ

మిర్యాలగూడ , డిసెంబర్ 16:- (వార్త మిర్రర్) ఈనెల 21న నల్లగొండ జిల్లా టాప్రా మహాసభ జరగనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జగదీష్ చంద్ర, శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాసభకు రాష్ట్ర అధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శి పి.కృష్ణమూర్తి మాజీ ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, టాప్రా నాయకులు జనార్దన్ రెడ్డి హాజరుకానున్నట్టు వారు తెలిపారు. మిర్యాలగూడలో జరిగే మహాసభ సమస్యలపై చర్చించనున్నట్లు పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకున్నట్టు వారు తెలిపారు. గత 3

### సంవత్సరాల నుండి సంఘం

నిర్వహించిన కార్యకలాపాలను చర్చించి రాబోయేకాలంలో పెన్షనర్ల సమస్యలు పరిష్కారాన్ని ఏ విధంగా నెరవేర్చుకోవాలని, అనేక పెన్షనర్ల సమస్యలు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 5 డిఏలు, పిఆర్సి లేదు, 2024 నుండి రిటైరైన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఈనాటికీ రానటువంటి పెన్షన్ బెనిఫిట్స్, మెడికల్ రీయంబర్స్మెంట్, ప్రతి జిల్లాలో ఒక వెల్నెస్ సెంటర్ ప్రారంభించాలని, నగదు రహిత ఆరోగ్య కార్డు ఇప్పించాలని, తదితర కోర్కెల మీద కూలంకషంగా చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి సంఘము నిర్వహించిన కార్యకలాపాలపై సమీక్ష చేసి రాబోయే కాలంలో తీసుకునే నిర?యాలపై ఈ సమావేశం తీర్మానాలు చేస్తుందని తెలిపారు. మహాసభకు జిల్లాలోని సుమారు 200 మంది హాజరుకానునట్టు తెలిపారు. మహాసభలు విజయవంతం చేయాలని కోరుకోరారు.

## గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను సన్మానించిన

### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్






మిర్యాలగూడ డిసెంబర్ 16:-

(వార్త మిర్రర్) ఈ నెల 14న జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఎన్నికైన మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామ సర్పంచ్ బెడుదురు వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ కొమ్మరాజుల నరసింహ వార్డు మెంబర్లను మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ క్యాంపు కార్యాలయంలో వారిని సత్కరించారు. ఎన్నికైన వారు ప్రజలకు చేరువగా ప్రజలకు దగ్గరగా ఉండాలని ప్రజలకు అందుబాటులో ఉండి వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగట్ల లింగయ్య యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు సూదిరెడ్డి శేఖర్రెడ్డి, రెమడాల శ్రీనివాసు, చింతరెడ్డి సైదిరెడ్డి, మచ్చ వెంకన్న, కరుణాకర్రెడ్డి, చెన్నారెడ్డి, కాసాని శ్రీను, రవీందర్రెడ్డి, రమణ, గాలి జానెడ్డి, గాలి సైదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# శబరిమల యాత్ర విజయవంతం కావడం దైవ అనుగ్రహం తోనే సాధ్యం

### హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

కంఠితమైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దీక్షను అయ్యప్ప స్వామికి ఇష్టమైన కన్నే స్వామిగా సుమారుగా 60 రోజులు పూర్తి చేసుకొని ప్రసిద్ధమైన గురువులతో ఇరుముడి కట్టించుకుని కేరళ రాష్ట్ర మందు ఉన్న అయ్యప్ప స్వామికి ఇరుముడి సమర్పించి స్వరాష్ట్రానికి తిరిగి వచ్చిన సందర్భంగా మీడియా మిత్రులు కలిసినప్పుడు టి ఎస్ సి వి అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ శబరిమల యాత్ర పూర్తి చేయడం అంటే దైవనుగ్రహంతోనే సాధ్యం దానికి తోడు గురు బలం మన గురువు అనుగ్రహం కూడా చాలా ముఖ్యమని తెలియజేశారు శబరిమల యాత్రలో భాగంగా మధురై లోని మీనాక్షి,అమ్మవారు సుందరేశ్వర స్వాములను పొలాల్లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని అరుణాచలంలోని అరుణాచలేశ్వర శివుని దర్శించుకోవడం ఈ జన్మలో గత జన్మలో చేసిన పుణ్యఫలంగా భావిస్తున్నామన్నారు ఈ దీక్షా సమయంలో మరియు యాత్ర సమయంలో మా యొక్క క్షేమాన్ని కోరుకున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలియజేశారు దీక్ష యాత్ర ముగించుకొని వచ్చిన నర్రి స్వామికి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అనేకమంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు



# జేతురం తండా సర్పంచ్ గా ఎన్నికైన భూక్య సంతోష్ నాయక్ ఘన సన్మానం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం లోని జేతురం తండా నూతన సర్పంచిగా ఎన్నికైనటువంటి భూక్య సంతోష్ నాయక్ కు వివిధ మండలంలోని నాయకులు, యువకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఒక యువ నాయకుడు స్వశక్తితో స్వజ్ఞానంతో ఎన్నో కష్టాలను ఎదుర్కొని జ్యోతిరంతండ గ్రామంలో 120 ఓట్ల మెజార్టీతో ప్రజలు యువ నాయకునికి పట్టం కట్టారు, భవిష్యత్తులో నేటి యువతరానికి మీరు ఆదర్శమని కొనియాడారు, ప్రజలకు మంచి చేయాలన్న సద్దేశంతో మీరు తీసుకున్న నిర్ణయాన్ని గ్రామ ప్రజలు సంతోషిస్తున్నారు మీ ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి చెందుతుందని విశ్వసించారు, ముఖ్యంగా పిల్లల విద్యపై దృష్టి పెడతారని ఆశిస్తున్నారు, ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, మాజీ ఎంపీటీసీ పచ్చనాయక్, జైపాల్ నాయక్,శ్రీకాంత్ నాయక్,నవీన్,రాజ్ కుమార్,శ్రీకాంత్, బొమ్మలరామారం మండలానికి చెందిన యువకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేసిన బిజెపి నేత గుండె గణేష్ ముదిరాజ్..

మియాపూర్ వార్త మిర్రర్ : నిరుపేదలు, అభాగ్యులు చలి నుండి తట్టుకుని ఉపశమనం పొందడానికి తనవంతు సాయం చేయాలనే ఉద్యేశం తో మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ప్రతీ సంవత్సరం శీతాకాలం లో రగ్గులు పంపిణీ చేస్తారు. అందులో భాగంగానే ఈ సారి కూడా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు గణేష్ ముదిరాజ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని బి కే ఎన్ క్లేవ్, మియాపూర్ మెట్రో స్టేషన్, రోడ్లపై నిరాశ్రయులైన నిరుపేదలకు, వృద్ధులకు, మహిళలకు, చిన్నపిల్లలకు రగ్గులు పంపిణీ చేశారు. ప్రతీ సంవత్సరం తనవంతు సాయంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి వారికి సాయం చేయాలని నిర్ణయం తీసుకుని ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు చేస్తుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, రెడ్డమ్మ, రామకృష్ణ రెడ్డి, శ్రీను, రాము, గోపాల్ రెడ్డి, శేఖర్, రాములు, నరేష్, హరి తదితరులు పాల్గొన్నారు



## ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు



మిర్యాలగూడ డిసెంబర్ 16:-( వార్త మిర్రర్) హైద్రాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సెన్స్ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశానికి ఈ నెల 15 నుండి 15 జనవరి వరకు దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జకాత్ ట్రస్టు నల్లగొండ జిల్లా ఇంచార్జీ ఎండీ. నిరంజన్ అలీ విలేఖరులకు తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో 2 సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్యానందిస్తారని? బైపిసి, ఎంపిసి, ఎంఇసి కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. 2 సంవత్సరాల ఇంటర్ విద్యతో పాటు నిట్, నీట్, జెఇఇ ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల పేద ముస్లిం, ముస్లిమేతర విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 9866550886కు సంప్రదించాలని ఆయన తెలిపారు.



## రాజకీయాలకు అతీతంగా సనాతన ధర్మాన్ని కాపాడుదాం: చింతకింది గోవర్ధన్ గౌడ్.....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :రాజకీయాలకతీతంగా హిందువులందరూ సనాతన ధర్మాన్ని కాపాడటంలో కంకణ బద్దులు అవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల పేట గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన కొయ్యల వినోద రాజా గౌడ్, గ్రామ వార్డ్ మెంబర్లు గురువారం శేరిలింగంపల్లిలోని చింతకింది గోవర్ధన్ గౌడ్ నివాసానికి విచ్చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గట్టి పోటీలోను రాజా గౌడ్ బృందం భారీ మెజారిటీతో గెలవడం అభినందనీయమని అన్నారు. గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అందరు కలసి కట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పరచడంతో పాటు హిందూధర్మాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం రాజాగౌడ్ తో పాటు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలను ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలసి అల్పాహారం సేవించారు.




## సికింద్రాబాద్, ముషీరాబాద్, సనత్‌నగర్‌లలో కొత్త డివిజన్ల డీలిమిటేషన్ అభ్యంతరాలపై ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 16....సికింద్రాబాద్, ముషీరాబాద్, సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాలలో కొత్త డివిజన్ల డీలిమిటేషన్‌పై విభజన వ్యవస్థ లేకపోవడంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని బిజెపి నాయకులు ఆరోపిస్తూ మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. కొత్తగా ఏర్పడిన డివిజన్లు భౌగోళిక ప్రాంతం, జనాభా రెండింటిలోనూ గణనీయమైన అసమానతలను చూపిస్తున్నాయని వార్డుల విభజన ప్రక్రియ సజావుగా జరగలేదని బిజెపి నాయకులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.కొన్ని డివిజన్లు విభజించబడినప్పటికీ, 45 కంటే ఎక్కువ పోలింగ్ బూత్‌లు ఉన్న మరికొన్ని విభజించబడలేదని, ఇది అసమతుల్యత, పరిపాలనా ఇబ్బందులకు దారితీస్తుందని తెలిపారు. ఈ అసమానతల ఫలితంగా ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాల అంతట నుండి అనేక అభ్యంతరాలు ప్రజల నుంచి వస్తున్నాయని తెలిపారు. తార్నాక ఎర్రగుంట ప్రాంతాన్ని తార్నాకలో కలపడం సరైనది కాదన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియలో ఏకరూపతను నిర్ధారించడానికి సంబంధిత అధికారులను జాగ్రత్తగా పరిశీలించాలని, వీలైనంత త్వరగా దిద్దుబాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించాలని కోరారు.సమర్థవంతమైన పరిపాలన, ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం కోసం నియోజకవర్గాల న్యాయమైన, ఆమోదయోగ్యమైన సమతుల్య విభజన అవసరమని నొక్కి చెబుతూ ఈ విషయంపై జిహెచ్ఎంసి కమిషనర్, తక్షణ జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని బిజెపి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, సీనియర్ నాయకులు మేకల సారంగపాణి, రవి ప్రసాద్ గౌడ్, నాయకులు కృష్ణ మూర్తి, బండారి ఉపేందర్ యాదవ్, మల్లి కంటి వీరన్న, పోచయ్య యాదవ్, శ్యామ్, ఆదర్శ్, సుక్క గణేష్ ముదిరాజ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# గుల్మొహర్ పార్క్‌లో ఘనంగా ప్రీ-క్రిస్మస్ వేడుకలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గుల్మొహర్ పార్క్ రెసిడెంట్స్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రీ-క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. లోక రక్షకుడైన యేసుక్రీస్తు జనన సందేశాన్ని చాటిచెప్పేలా ఏర్పాటు చేసిన ఆకర్షణీయమైన అలంకరణలు, సందర్శకులను ఆకట్టుకున్నాయి.శాంతి, ప్రేమల సందేశంఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో బైబిల్ వాక్యాలను పఠించారు. రెవరెండ్ డి. శాంసన్ పాస్టర్ ప్రసంగిస్తూ.. యేసుక్రీస్తు జననం కేవలం ఒక మతానికి పరిమితం కాదని, లోకమంతా ఐక్యతతో, శాంతి సమాధానాలతో జీవించాలనేదే ఆయన మార్గమని పేర్కొన్నారు.కాలనీ ప్రెసిడెంట్ షేక్ ఖాసీం సార్ మాట్లాడుతూ.. పొరుగువారిని ప్రేమించాలన్న క్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, శత్రువులను సైతం ప్రేమించగలగడమే గొప్ప విషయమని తెలిపారు.సేవా దృక్పథం 80 మంది సిబ్బందికి వస్త్రదానంపండుగ అంటే కేవలం వేడుకలే కాదని, తోటివారికి సాయపడటమేనని చాటిచెబుతూ కాలనీలో నిరంతరం సేవలందించే సుమారు 80 మంది సిబ్బందికి (సెక్యూరిటీ గార్డులు, స్వీపర్స్, మాలీలు, వాటర్ వర్కర్స్) నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. పేదలను, శ్రామికులను గౌరవిస్తూ వారిని సత్కరించడం పట్ల పలువురు అసోసియేషన్ సభ్యులను అభినందించారు.పాల్గొన్న ప్రముఖులు...ఈ కార్యక్రమం అక్క నాగన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో: కాలనీ సెక్రటరీ ఆనంద్ కుమార్ ప్రభాకర్ చారి, కుమార్, రాజు, రవి



బాబువిక్టోరియా రాణి,షకీల్, గంగిశెట్టి రోసెలైన్మరియు కాలనీవాసులు, క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి గీతాల ఆలాపనతో ప్రాంగణం మార్మోగింది.ముగింపు:చివరగా కాలనీవాసులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇటువంటి వేడుకల ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరియు పరస్పర గౌరవం పెరుగుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు....

# టీయూడబ్ల్యూజే రంగారెడ్డి యూనిట్ పనితీరు భేష్

### ఏ పి మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ ప్రశంస....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జర్నలిస్టు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే యూనిట్ చేస్తున్న కృషి, పోరాటం ఎంతో గొప్పదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ అన్నారు. మంగళవారం నాడు శేరిలింగంపల్లి వచ్చిన సందర్భంగా సురేష్ ని రంగారెడ్డి జిల్లా యూనిట్ తరుపున స్వాగతం పలికి, ఛైర్మన్ గా ఎన్నికైన తర్వాత తొలిసారిగా వచ్చిన సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ ని మర్యాద పూర్వకంగా కలిసిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, జిల్లా ఎలాక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్, ఆర్గనైజీ%శీ%గ్ సెక్రటరీ ఎండీ యాసీన్, జాయింట్ సెక్రటరీ నరేష్, సభ్యులు మహేందర్, జయరాం, బస్వారాజ్, నూతల పాటి శ్రీనివాస్ చౌదరి, తదితరుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు..ఐజేయూ అనుబంధ ఏపియూడబ్ల్యూజే లో క్రియాశీలంగా ఉన్న సురేష్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ గా, జాతీయ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ గా ఉండటం మా యూనియన్ కు శుభసూచకం అని ఈ సందర్బంగా రంగారెడ్డి జిల్లా నేతలు ఈ సందర్బంగా పేర్కొన్నారు.రెండు రాష్టాల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని



ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నేతలకు ఆలాపటి సురేష్ అభినందనలు తెలిపారు.జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, జిల్లా ఎలాక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్ లను అభినందించి నూతనంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కమిటీ, శేరిలింగంపల్లి యూనిట్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం.....

**పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చిన ...**

**బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్....**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : కొండాపూర్ మసీదు బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కంటేస్టేడ్ ఎమ్మెల్యే , ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ సమక్షంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరికి ఇది మంచి అవకాశమని, పోటీ చేయాలనుకునే వారు రేపటి నుండే ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నించాలని, పోటీ నిలిచే ప్రతి ఒక్కరికీ మా నుండి, పార్టీ నుండి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. నియోజకవర్గంలో కొత్త ఓటర్లపై దృష్టి, బోగస్ ఓట్లను తొలగించడం, 21 వ తారీకు లోపు డివిజన్ల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని పార్టీ పరమైన బూత్ అధ్యక్షుల నియామకాలు పూర్తి చేయాలని సూచించారు, బూత్ల వారిగా రోజు ప్రజలను కలుస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ అదే విధంగా వారి సమస్యలను గుర్తించి, నాయకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని డివిజన్ల లో శంకుస్థాపన రాళ్ళను వేసి పనులు పూర్తి కానీ గుర్తించి ప్రభుత్వాన్ని, అధికార పార్టీ నాయకులను ప్రశ్నిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు, బి.ఆర్.ఎస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులను పార్టీలోకి ఆహ్వానించి చేరికలను ముమ్మరం చేయాలన్నారు, మొన్నటి వరకు బి..ఆర్.ఎస్ లో ఉన్న నాయకులే



ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారని ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలన్నారు. శేరిలింగంపల్లిలో కాషాయ జెండా ఎగరవేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కలసికట్టుగా నిబద్ధతతో పనిచేసి కొత్త గా ఏర్పడిన 24 డివిజన్ల లో గెలుపుగా బాసటగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, యువ మోర్చా, మహిళా మోర్చా, ఎస్సీ, ఎస్టీ మోర్చా, మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేత

### శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సతీమణి కమలా సుధీర్ రెడ్డి

ఎల్.బి.నగర్ 16 డిసెంబర్ ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సతీమణి, జయచంద్రా రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ దేవిరెడ్డి కమలా సుధీర్ రెడ్డితో కలిసి మా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డివిజన్ ఆడపడుచుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగ పరుచుకుని సుమారు 80 మంది మహిళలు టైలరింగ్ శిక్షణను పూర్తి చేసుకున్న సందర్భంగా, వారికి కమలా సుధీర్ రెడ్డి చేతుల మీదగా సర్టిఫికేట్ లు పంపిణీ చేశారు. ట్రైనింగ్ ఇవ్వడానికి సహకరించిన ముగ్గురు ట్రైనర్లకు జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఒక్కొకరికి 6,000/- రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ జెక్కిడి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ జయచంద్రా రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కమలా సుధీర్ రెడ్డి కార్యక్రమం చేయడానికి ఎలా కారణం అయ్యారో వారి ప్రోత్సాహం, ఆదర్శవంతమైన వారి సేవలు ప్రభావితం చేసిన విషయాలను వెల్లడించారు. శివపార్వతుల వంటి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దంపతులు రాజకీయంగా ప్రోత్సహిస్తూ తమకు అన్ని విధాల సహకరిస్తున్నారని గుర్తు చేశారు.ఈ ఉచిత టైలరింగ్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి ముందుకు సాగుతున్న డివిజన్ ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలుపుతూ టైలరింగ్ ని వృత్తిగా మార్చుకునే ఆడపడుచులకు మా ట్రస్ట్ ద్వారా ఉచితంగా కుట్టు మెషిన్ లను కూడా అందిస్తానని వారికి హామీ ఇస్తూ వారందరూ ఆర్థికంగా ఎదగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని గుర్తు చేశారు.డివిజన్ ఆడపడుచులు ఎవరైనా ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగస్వాములు కావాలంటే వారికి పూర్తి సహకారం అందిస్తానని రఘువీ రెడ్డి



వెల్లడించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన సారిక, కేకేఎల్ గౌడ్ కి, ట్రైనర్లకు, బి ఆర్ ఎస్ పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు, కార్యక్రమం చేసుకోడానికి కమ్యూనిటీ హాల్ ఇచ్చిన వినాయక నగర్ సంక్షేమ సంఘానికి, ఏర్పాట్లు చేసిన చంద్రా రెడ్డికి, డివిజన్ యువతకు, మిత్రులకు జక్కిడి రఘువీర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# గుండె సంబంధిత వ్యాధిగ్రస్తురాలకి మెడిసిన్ అందజేత

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 16( వార్త మిర్రర్) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని కంకణాలగూడెం గ్రామవాసి సిరిపంగి నర్సమ్మ,భర్త చంద్రయ్య,గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్,వారు వెంటనే స్పందించి గత నెలరోజుల క్రితం 15,000 పదిహేను వేల రూపాయల మెడిసిన్ అందించారు.నేడు ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ తరపున మరోసారి నర్సమ్మ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి మరోసారి 45,000 నలభై ఐదు,వేల రూపాయల మందులు అందించారు.తన ఆరోగ్యం మెరుకు కోసం పాటుపడుతున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్,వారికి నర్సమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు,ఓర్సు విజయ్,సిరిపంగి గాలయ్య,శంకరయ్య, తదితరులు, పాల్గొన్నారు.



# సర్పంచ్ గా గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా - ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



నేటి ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నారాయణపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయతీగా నిలుపుతానని ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి తెలిపారు, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ మద్దతు, గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ గా గెలిచిన అనంతరం గ్రామంలో డ్రైనేజీ సమస్యఅధికంగా ఉందని, అదేవిదంగా వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు, యువతకు ఓపెన్ జిమ్, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, గ్రంథాలయ అభివృద్ధి తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా గ్రామంలో చాలా మందికి పింఛన్లు అందడం లేదని సర్పంచ్ గా గెలిచిన తర్వాత వారికి పింఛన్లు వచ్చే విధంగా కృషి చేస్తా అన్నారు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తానని హామీ ఇచ్చారు





## గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్తు: సిఐ, మన్మధ కుమార్

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 16

గ్రామపంచాయతీ ఎన్నికలవేళ చౌటుప్పల్ పోలీస్ యంత్రాంగం అప్రమత్తమయింది. ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని సిఐ మన్మధ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం రోజున చౌటుప్పల్ మండలం దండుమల్కాపూర్ లో పోలీస్ బలగాలతో కలిసి రూట్ /ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగిన వెంటనే సమాచారం ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సి ఐ అన్నారు..

## సింగరేణి సీఎండీగా కృష్ణభాస్కర్

హైదరాబాద్, డిసెంబర్ 16 : సింగరేణి సంస్థ నూతన సీఎండీగా కృష్ణ భాస్కర్‌ను ప్రభుత్వం నియమించింది. ట్రాన్స్‌కో సీఎండీగా ఉన్న ఆయన సిం గరేణి సీఎండీగా అదనపు బాధ్యతలప్పగించింది. ప్రభుత్వ ఉత్తర్వులందుకున్న కృష్ణభాస్కర్ మంగళవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌కు చేరుకుని సీఎండీగా బాధ్యతలు స్వీకరించారు. తదుపరి ఉత్తర్వులొచ్చే వరకు ఆయన సీఎం డీగా కొనసాగనున్నారు. అయితే ఇంతకాలం సీఎండీగా పనిచేసిన ఎన్ బలరాం డిప్యుటేషన్ గడువు ముగియడంతో ఈ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. మరోవైపు ఒడిశాలో 4,900 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లను నిర్మించనున్నట్టు సింగరేణి ప్రకటించింది. దీంట్లో 2,400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్‌తోపాటు 2,500 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లను నిర్మించతలపెట్టింది.

# హైదరాబాద్‌లో క్వాంటమ్ ఏఎంసీ కార్యాలయం

హైదరాబాద్, డిసెంబర్ 16 : క్వాంటమ్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ..హైదరాబాద్‌లో తన నూతన కార్యాలయాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో సీమంత్ శు క్లా మాట్లాడుతూ..దక్షిణాదిలో ఉనికిని మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఈ నూతన ఆఫీస్ ప్రారంభించినట్టు చెప్పారు. రాష్ట్రంలో ఫండ్లలో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుండటం వల్లనే ఇక్కడి వ్యాపారంపై ప్రత్యేక దృష్టి సారించినట్టు చెప్పారు.

# వెండి కిలో రూ.2 లక్షలు.. రూ 5,100 పెరిగిన కిలో ధర

న్యూఢిల్లీ, డిసెంబర్ 12: వెండి రికార్డుల మీద రికార్డులు బద్దలుకొడుతున్నది. కిలో ధర ఏకంగా రూ.2 లక్షలకు చేరువైంది. వరుసగా మూడురోజులుగా పెరుగుతున్న వెండి శు క్రవారం మరోమెట్టు పైకి ఎక్కింది. కిలో ధర రూ.5,100 ఎగబాకి రూ.1,99,500 పలికింది. ఈ ధరలు దేశ రాజధాని న్యూఢిల్లీ మార్కెట్‌కు సంబంధించినవి. గురువారం రూ.2,400 పెరిగిన కిలో ధర బుధవారం రికార్డు స్థాయిలో రూ.11,500 పెరిగిన విషయం తెలిసిందే. గడిచిన మూడు రోజుల్లో కిలో ఏకంగా 20 వేల వరకు అధికమైంది. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ అధికంగా ఉండటంతోపాటు పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో ధరలు పుంజుకుంటున్నాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. వెండితోపాటు పసిడి పరుగులు పెట్టింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.1,100 ఎగబాకి రూ.1,33,600 పలికింది. అంతకుముందు ఇది రూ.1,32,490గా ఉన్నది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ గోల్డ్ ధర రూ.2,450 ఎగబాకి రూ.1,33,200కి చేరుకోగా, 22 క్యారెట్ ధర కూడా అంతేస్థాయిలో పెరిగి రూ.1,22,100 పలికింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 64 డాలర్లు ఎగబాకి 4,377 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, అలాగే వెండి 65 డాలర్ల వద్ద కొనసాగుతున్నది. ఫ్యూచర్ మార్కెట్లో వెండి చారిత్రక గరిష్ఠ స్థాయి పలికింది. మార్చి నెల డెలివరీకిగాను కిలో వెండి ఏకంగా రూ.1,420 అధికమై రూ.2 లక్షలు దాటింది. ఫ్యూచర్ ట్రేడింగ్ మార్కెట్లో ఇదే గరిష్ఠ స్థాయి కావడం విశేషం. గడిచిన నాలుగ సెషన్లలో వెండి ఏకంగా రూ.18,620 లేదా 10 శాతం ఎగబాకింది. సోమవారం రూ.1,81,742గా ఉన్న ధర ప్రస్తుతం రూ.2 లక్షలు అధిగమించింది. అలాగే ఫిబ్రవరి నెల డెలివరీకిగాను గోల్డ్ ధర రూ.1,34,966గా నమోదైంది.